**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


విజయవాడ,
**తేది : 7 ఫిబ్రవరి, 2019.**

**శ్రీయుత నారా చంద్రబాబు నాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం,
అమరావతి.

**ఈ రోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పి.మధు ముఖ్యమంత్రి గారికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాము – జె.ప్రభాకర్**

**ఆర్యా!**

**విషయం : ఎపిపిఎస్‌సి స్క్రీనింగ్ టెస్ట్‌లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు వెంటనే ఇంటర్వ్యూలు నిర్వహించి నియామకాలు ఇవ్వాలని కోరుతూ.....**

రాష్ట్రంలోని 14 యూనివర్సిటీలలో 1108 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు 2017 డిసెంబరు, 2018 జనవరిలో నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ నోటిఫికేషన్ కోసం 15 సంవత్సరాలనుండి అభ్యర్థులు పడిగాపులు పడుతున్నారు. ఎపిపిఎస్‌సి ద్వారా ఏప్రిల్ 2018లో అభ్యర్థులందరికీ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి, ఆగస్టులో ఫలితాలు వెల్లడించారు. ఇంతవరకు అర్హులైన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించలేదు. ఇటీవల రాయలసీమ, యోగివేమన, విక్రమ సింహపురి, అంబేద్కర్ యూనివర్సిటీలు ఇంటర్వ్యూలకు షెడ్యూలు విడుదల చేసి కూడా ఎటువంటి కారణం చెప్పకుండానే నిరవధిక వాయిదా వేశారు. మన రాష్ట్రంతోపాటే నోటిఫికేషన్ ఇచ్చిన హర్యానా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో నియామకాలు పూర్తయ్యాయి.

సుప్రీం కోర్టు రిజర్వేషన్లపై ఇచ్చిన తీర్పును అనుసరించి నోటిఫికేషన్ రద్దు అవుతుందని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అర్హులైన క్యాండిడేట్లు తమ భవిష్యత్‌పై తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ అంశాన్ని పరిశీలించి స్క్రీనింగ్ టెస్ట్‌లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు తక్షణం ఇంటర్వ్యూలు నిర్వహించి, ఖాళీ పోస్టులు భర్తీ చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి